# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | బుధవారం - 14 - జనవరి 2026 | సంపుటి:3 | సంచిక:227 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in


## అటెన్షన్ డైవర్షన్ డ్రామాలే రేవంత్ ప్రభుత్వ విధానం : కేటీఆర్

- విచారణల పేరుతో కమిషన్లు, సిట్లు – పాలనా వైఫల్యాల నుంచి తప్పించుకునే ప్రయత్నం
- కాంగ్రెస్ నేతల అవినీతిపై సిట్ లేదు.. మీడియాపై మాత్రం దాడులు
- ప్రశ్నించే గొంతుకలను వేధిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ ప్రభుత్వం తరచూ అటెన్షన్ డైవర్షన్ డ్రామాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. విచారణల పేరుతో కమిషన్లు, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీములు ఏర్పాటు చేయడం తప్ప, నిజమైన అవినీతి కేసులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక మంత్రి పీఏ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచరుడితో కలిసి ఒక పారిశ్రామికవేత్తను తుపాకీతో బెదిరించి రూ.300 కోట్లు డిమాండ్ చేసిన ఘటనపై సిట్ ఎందుకు ఏర్పాటు చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు.

మిగతా 2లో..

## కవిత కాంగ్రెస్‌లో చేరతారన్న ప్రచారంలో వాస్తవం లేదు : మహేశ్ కుమార్ గౌడ్

- కవిత వ్యాఖ్యలకు కాంగ్రెస్‌కు సంబంధం లేదు
- బీఆర్ఎస్ అవినీతిపై కవిత ఆరోపణలే నిదర్శనం
- సిట్ ఏర్పాటు మంచి నిర్ణయం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారంపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టంగా స్పందించారు. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చి చెప్పారు. కవిత చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీ, అవినీతిపై కవిత చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్‌లో అవినీతి జరిగిందని స్వయంగా కవితనే ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల దోపిడీపై కాంగ్రెస్ ప్రశ్నిస్తే రాజకీయ ఆరోపణలు అంటారని, అయితే అదే ఆరోపణలు కవిత చేస్తే ఎందుకు మౌనంగా ఉంటారని ప్రశ్నించారు.

మిగతా 2లో..

## ఆర్‌యూబీ నెం.739 వద్ద అదనపు వెంట్‌కు భూమి పూజ

- అల్వాల్–బొల్లారం బజార్ మధ్య **ట్రాఫిక్ సమస్యలకు ఉపశమనం**
- కేంద్ర నిధులతోనే రైల్వే ప్రాజెక్టుల వేగవంతం
- హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి భారీ వ్యయం
- ఎంపీ ఈటెల రాజేందర్



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అల్వాల్ మరియు బొల్లారం బజార్ రైల్వే స్టేషన్‌ల మధ్య ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జ్ నెం.739 వద్ద అదనపు వెంట్ ఏర్పాటు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి, రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనాథ్, డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ, సీనియర్ డీసీఎం అనిరుధ్ పామర్, సీపీఆర్ఓ ఏ. శ్రీధర్‌తో పాటు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మిగతా 2లో..



ఉస్మానియా మెడికల్ కాలేజీలో

## 1257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాలు

- నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం
- వైద్య వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి
- ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

ఉస్మానియా మెడికల్ కాలేజీలో నూతనంగా ఎంపికైన 1257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని అభ్యర్థులను అభినందించారు. రాష్ట్ర వైద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇది కీలక ముందడుగుగా మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ సేవలు వేగంగా, నాణ్యంగా అందించాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున ఈ నియామకాలు చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వైద్య నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవల వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. బాధ్యతాయుతంగా పని చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

మిగతా 2లో..

# అభివృద్ధి–సంక్షేమం సమపాళ్లలోనే ప్రజా ప్రభుత్వం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- అశ్వరావుపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- డమ్మేపేటలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ప్రారంభం
- మేడారం జాతరకు శాశ్వత నిర్మాణాలు – కాకతీయ శైలిలో అభివృద్ధి



భద్రాద్రి కొత్తగూడెం, (తెలంగాణ ముచ్చట్లు):

అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, గృహనిర్మాణ, ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పర్యటన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

అశ్వరావుపేటలో రూ.1.5 కోట్ల వ్యయంతో మున్సిపల్ మార్కెట్, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణ పనులకు, అలాగే రూ.7 కోట్ల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయ్యాక పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. అలాగే డమ్మేపేటలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించి, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతరను శాశ్వత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు. జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న మహాజాతర కోసం కాకతీయ శైలిలో శాశ్వత రాతి నిర్మాణాలు చేపడుతున్నామని, ఇవి రాబోయే 200 సంవత్సరాల పాటు నిలిచేలా రూపొందిస్తున్నామని వెల్లడించారు.

మేడారం జాతర అభివృద్ధి పనుల పరిశీలనకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న మేడారాన్ని సందర్శించనున్నారని, జనవరి 19న పునరుద్ధరణ, అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నారని మంత్రి ప్రకటించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం జాతరను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.







నారాయణపేట–సీసీఎస్

## కేసుల దర్యాప్తుకు సిట్ ఏర్పాటు

- మహిళా ఐఏఎస్ అధికారిణి అవమాన కేసు, సీఎం ఫోటో మార్ఫింగ్ వ్యవహారంపై విచారణ
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ పర్యవేక్షణలో ఎనిమిది మంది అధికారులతో ప్రత్యేక బృందం
- భావప్రకటన స్వేచ్ఛ దుర్వినియోగమైతే నియంత్రణ తప్పదని న్యాయవేత్తల హెచ్చరిక

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్, హైదరాబాద్‌లోని సీసీఎస్‌లో నమోదైన పలు సున్నితమైన కేసుల దర్యాప్తు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. మహిళా ఐఏఎస్ అధికారిణిని కించపరిచిన ఘటనతో పాటు, నారాయణపేట మద్దూర్‌లో నమోదైన కేసులను ఈ సిట్ విచారించనుంది. ఈ మేరకు డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సిట్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పర్యవేక్షించనున్నారు.

సీఎం ఫోటోలను మార్ఫింగ్ చేసిన కేసు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేసిన ఘటనలో నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కవిత కాంగ్రెస్‌లో చేరతారన్న ప్రచారంలో వాస్తవం లేదు : మహేశ్ కుమార్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

గతంలో జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఒక నియోజకవర్గం మూడు నాలుగు జిల్లాల్లో పడేలా వ్యవస్థ రూపొందించారని విమర్శించారు. కేసీఆర్ తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసమే జిల్లాల విభజన చేశారని ఆరోపించారు.

బీజేపీకి గతం తప్ప భవిష్యత్తు లేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. దేవుడి పేరు ప్రస్తావించకుండా బీజేపీ రాజకీయాలు చేయదని విమర్శించారు. అసలైన హిందువులు కాంగ్రెస్ నాయకులేనని, తాము ఇంట్లో పూజ చేసుకుంటామని, బయటకు వచ్చాక అన్ని మతాలను గౌరవిస్తామని తెలిపారు. బీఆర్ఎస్‌కు చరిత్ర మాత్రమే మిగులుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మంత్రులకు ముఖ్యమంత్రి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని తెలిపారు. మేడారంలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని అభిప్రాయపడ్డారు. సినిమాల టికెట్ ధరల విషయంలో పరిశ్రమను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. పార్టీలో ఒకరికి రెండు నామినేటెడ్ పదవులు ఇవ్వవద్దని నిర్ణయించినట్లు వెల్లడించారు. మీడియాలో ఐఏఎస్ అధికారులపై వచ్చిన ఆరోపణలు సరికాదని, ఇష్టారీతిన వార్తలు రాయడం తగదని వ్యాఖ్యానించారు. మీడియాలో జరిగిన అసత్య కథనాలపై సిట్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయమని పేర్కొంటూ, భావప్రకటన స్వేచ్ఛ పేరుతో వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# అటెన్షన్ డైవర్షన్ డ్రామాలే రేవంత్ ప్రభుత్వ విధానం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ములుగు జిల్లాలో మంత్రి పీఏ ఇసుక దందాలో కోట్లు దండుకుంటే కేసులేవీ లేవని, సిట్ కూడా లేదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి కొడుకు గూండాలతో కలిసి వందల కోట్ల భూ కబ్జాలకు పాల్పడితే, కేసు నమోదు చేసిన పోలీస్ అధికారినే బదిలీ చేశారని విమర్శించారు.

ఏఐసిసి సెక్రటరీ, రేవంత్ సన్నిహితుడు సంపత్ కుమార్ జాతీయ రహదారి కాంట్రాక్టర్‌ను మారణాయుధాలతో బెదిరించి రూ.8 కోట్లు డిమాండ్ చేసిన ఘటనపై కేసు లేదని, సిట్ అసలే లేదని కేటీఆర్ అన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల బంకర్ బెడ్స్ కొనుగోలులో రూ.100 కోట్ల కుంభకోణం జరిగినా బాధ్యులైన కాంగ్రెస్ నేతలపై ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. లిక్కర్ హోలోగ్రాం టెండర్, చీప్ లిక్కర్ కంపెనీలకు అక్రమ అనుమతులు, 400 ఎకరాల యూనివర్సిటీ భూమి అక్రమ విక్రయం వంటి భారీ స్కాంలపై కూడా సిట్ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. అయితే అధికార పక్షానికి దగ్గరగా ఉన్న ఒక టీవీ ఛానెల్ రాష్ట్ర మంత్రి మీద వేసిన వార్తను కేవలం ఉటంకించిందన్న కారణంతో అనేక ఛానెల్స్, డిజిటల్ మీడియా సంస్థలపై సిట్ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని కేటీఆర్ ఆరోపించారు. వార్త వేసిన ఛానెల్‌పై చర్యలు తీసుకోకుండా, సిట్ పేరుతో మీడియాను వేటాడడం ఎందుకని ప్రశ్నించారు. ఈ సిట్ ఎవరిని కాపాడటానికి? ఎవరిని వేటాడటానికి? అని ఆయన నిలదీశారు. ప్రజలు రేవంత్ ప్రభుత్వ ఓవరాక్షన్‌ను గమనిస్తున్నారని, ప్రశ్నించే గొంతుకలైన మీడియా, డిజిటల్ మీడియా సంస్థలపై వేధింపులు ఆపకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.





# ..1257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు మంత్రి స్పష్టం చేశారు. అర్హత, ప్రతిభ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులు ప్రభుత్వ వైద్య సేవల ప్రమాణాలను మరింత పెంచాలని కోరారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మానవ వనరుల బలోపేతానికి ప్రభుత్వం సమాంతరంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్, వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు.





# మేడారం సమ్మక్క – సారలమ్మ మహాజాతరకు రికార్డు స్థాయి ఏర్పాట్లు

- **మహాజాతరకు రూ.251 కోట్ల మంజూరు – చరిత్రలోనే అతిపెద్ద కేటాయింపు**
- **జనవరి 28 నుంచి 31 వరకు 3 కోట్ల మందికి పైగా భక్తుల రాక అంచనా**

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అపూర్వమైన ఏర్పాట్లు చేస్తోందని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క వెల్లడించారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం వారు ఈ వివరాలు తెలిపారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే ఈ మహాజాతరకు దాదాపు 3 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ మహాజాతరకు రూ.251 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో ఏర్పాట్ల కోసం రూ.150 కోట్లు, గద్దెల పునరుద్ధరణకు రూ.101 కోట్లు కేటాయించారు. ఇది మేడారం జాతర చరిత్రలోనే అత్యధిక నిధుల కేటాయింపుగా అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్వయంగా జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేయాలని, డ్రోన్ల ద్వారా నిఘా పెంచాలని, పారిశుద్ధ్యం, ప్రజా సమాచార వ్యవస్థలను అత్యున్నత స్థాయిలో నిర్వహించాలని సీఎం సూచించినట్లు చెప్పారు. ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర మాట్లాడుతూ, రోజుకు గరిష్టంగా 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేడారం మహాజాతర అధికారిక లోగో, ప్రత్యేక యాప్, ప్రచార వీడియోలను విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి, ఆదివాసీ సంప్రదాయాల ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలతో, అపూర్వ స్థాయిలో జాతరను నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని వారు తెలిపారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనసేన పార్టీ విస్తరణ పర్యటన

- **పార్టీ విస్తరణలో భాగంగా విస్తృత పర్యటన**
- **మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సమన్వయ సమావేశాలు**
- **బూత్ స్థాయి బలోపేతంపై దృష్టి**

**నిజామాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనసేన పార్టీ విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పర్యటన విజయవంతంగా ముగిసిందని జనసేన పార్టీ జిల్లా నాయకుడు మచ్చ సుధాకర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, బాధ్యతదారులతో నిర్వహించిన సమావేశాలు సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా దోహదపడ్డాయని పేర్కొన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాస్, సంతోష్‌లతో సమావేశమై స్థానికంగా పార్టీ కార్యాచరణపై చర్చించారు. అలాగే ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో రమేష్, ఆరె ప్రవీణ్, సాయి రెడ్డి, రజనీకాంత్ గౌడ్, సురేష్, రాజేందర్ గౌడ్‌లతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, స్థానిక సమస్యలు, పార్టీ బలోపేత చర్యలపై అభిప్రాయాలు సేకరించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో దినేష్, మల్లేష్‌లతో సమావేశమై బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని బలపర్చే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల మధ్య పార్టీని మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఈ పర్యటన ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, తెలంగాణలో జనసేన పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలబెట్టేందుకు నిరంతరం కృషి చేస్తామని మచ్చ సుధాకర్ స్పష్టం చేశారు.

# ఆర్‌యూబీ నెం.739 వద్ద అదనపు వెంట్‌కు భూమి పూజ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, వార్డు మెంబర్ నుంచి ఎంపీ వరకూ ప్రతి ప్రజాప్రతినిధి ప్రజల ఓట్ల ద్వారానే గెలుస్తారని, అధికార-ప్రతిపక్ష భేదాలను పక్కనపెట్టి సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు ఉండటం ఒకవైపు అదృష్టమైతే, మరోవైపు ట్రాఫిక్ సమస్యల రూపంలో సవాలుగా మారిందని తెలిపారు. ఈ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించడమే కాకుండా, కేంద్ర మంత్రిని కలిసి నిధుల మంజూరుకు కృషి చేసినట్లు చెప్పారు.

సాధారణంగా రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు, భూసేకరణ అవసరమవుతాయని, అయితే జాప్యాల వల్ల పనులు నిలిచిపోకూడదనే ఉద్దేశంతో నిధుల భారాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఒప్పించగలిగామని ఈటెల రాజేందర్ వెల్లడించారు. తన నియోజకవర్గ పరిధిలో మొత్తం 23 రోడ్ అండర్ బ్రిడ్జ్‌లు, 23 రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, 1993 నుంచి పెండింగ్‌లో ఉన్న కొన్ని బ్రిడ్జి పనులు ఇప్పుడు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం రైల్వే శాఖ అత్యంత చురుగ్గా పనిచేస్తోందని అన్నారు. హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి సుమారు రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఎంపీ వివరించారు. సికింద్రాబాద్‌కు ఏడు వందల ఇరవై కోట్లు, కాచిగూడకు నాలుగు వందల యాభై కోట్లు, నాంపల్లికి మూడు వందల యాభై కోట్లు, చర్లపల్లికి నాలుగు వందల యాభై కోట్లతో కొత్త టెర్మినల్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఈ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కారణమని పేర్కొన్నారు. పోస్టర్లపై ఫోటోల కంటే ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడమే తన లక్ష్యమని, ప్రజా సంక్షేమమే తన ఏకైక ఎజెండా అని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.




# నారాయణపేట–సీసీఎస్ కేసుల దర్యాప్తుకు సిట్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌లో కావలి వెంకటేష్ అనే వ్యక్తిపై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు ఈ నెల 11న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారాన్ని కూడా సిట్ దర్యాప్తు చేయనుంది.

**మహిళా ఐఏఎస్ అధికారిణి అవమానంపై సీసీఎస్ కేసు**


ఇటీవల మహిళా ఐఏఎస్ అధికారిణిని కించపరిచే విధంగా వార్తలు ప్రసారం చేసిన వ్యవహారంలో ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేష్ రంజన్ ఫిర్యాదు మేరకు సీసీఎస్‌లో కేసు నమోదైంది. రెండు తెలుగు న్యూస్ ఛానెల్స్‌తో పాటు ఏడు యూట్యూబ్ ఛానెళ్లపై బీఎన్ఎస్ 75, 78, 79, 351(1), 352(2) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులనూ సిట్ విచారించనుంది.

**సిట్ సభ్యులు**

ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్ సెల్ ఎస్సై హరీశ్ సభ్యులుగా ఉన్నారు.

**భావప్రకటన స్వేచ్ఛపై హెచ్చరిక**

వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే వార్తల ప్రసారాన్ని న్యాయవేత్త జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఐఏఎస్ అధికారిణుల పట్ల అసభ్యంగా రాయడం గర్హనీయమని ఆయన వ్యాఖ్యానించారు. భావప్రకటన స్వేచ్ఛ సమాజానికి ప్రాణవాయువులాంటిదైనా, రాజ్యాంగం పరిమితిలేని స్వేచ్ఛను హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. దుర్వినియోగం జరిగితే నియంత్రణ తప్పదని హెచ్చరిస్తూ, స్వీయ నియంత్రణ అత్యవసరమని సూచించారు.



**ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ సిట్**

ఇదిలా ఉండగా, తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులోనూ ఇప్పటికే సిట్ ఏర్పాటైంది. ఈ సిట్‌ను కూడా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేశారు. ఈ బృందంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎస్.ఎం. విజయ్ కుమార్, డీసీపీ నారాయణ్ రెడ్డి, డీసీపీ రితురాజ్, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ రవీందర్ రెడ్డి తదితరులు సభ్యులుగా ఉన్నారు.

అదే విధంగా బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణ కోసం గతంలో ఏర్పాటు చేసిన సిట్ పలువురు ప్రముఖులను విచారించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సినీ నటులు ప్రకాశ్ రాజ్, దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీతో పాటు మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు.

ఈ పరిణామాలతో తెలంగాణలో సిట్ దర్యాప్తులు మరోసారి రాజకీయ, మీడియా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ప్రభుత్వాలు పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలి




- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

**హుజురాబాద్,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** ప్రభుత్వాలు పద్మశాలీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం లోని రాంపూర్, శాలపల్లి, సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, కందుగుల, కాట్రపల్లి గ్రామాల్లో నూతనంగా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా ఎన్నికైన పద్మశాలి సమాజానికి చెందిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వోడ్నాల రవీందర్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పద్మశాలి కులస్తులతో సమావేశాలు నిర్వహించి, ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సుమారు ఇరవై ఎనిమిది లక్షల మంది ఉన్న పద్మశాలి కులస్తులు విద్య, వైద్య, వస్త్ర ఉత్పత్తి రంగాలతో పాటు అనేక విభిన్న రంగాల్లో శ్రామికులుగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. నైపుణ్యం, కష్టపడి పనిచేసే స్వభావం ఉన్నప్పటికీ ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో పద్మశాలీలు ఇంకా వెనుకబడి ఉన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తగిన సహకారం అందకపోవడం వల్ల రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం దక్కడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్నప్పటికీ కేవలం ఒకే ఒక్క శాసనసభ్యుడు మాత్రమే ఉండటం పద్మశాలి కుల వెనుకబాటుతనాన్ని సూచిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన పద్మశాలి నాయకులకు జిల్లా వ్యాప్తంగా సన్మానాలు నిర్వహించడం ద్వారా రాజకీయ చైతన్యం కల్పించడమే లక్ష్యమని అన్నారు. పద్మశాలీల ఐక్యత, రాజకీయ ఎదుగుదల కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, జిల్లా పద్మశాలి సంఘం కార్యనిర్వహక కార్యదర్శి వోడ్నాల రవీందర్, మండల నాయకులు వంగ సత్యనారాయణ, పోతరాజు సంపత్, సర్పంచులు మూషం సంగీత గణేష్, మంతెన సుమలత సురేందర్, ఉపసర్పంచులు జడల అశోక్, ఇప్పలపల్లి రామకృష్ణ, వార్డు సభ్యులు ఆడెపు మార్కండేయ, కందకట్ల వనజ మురళి, తడిగొప్పుల భిక్షపతి, నిర్మలా రవి, గాజుల కుమారస్వామి, కోమటి శ్రీనివాస్, మూషం భిక్షపతి, పాత్రికేయులు గాజంగి అఖిల్, జూపాక శివమణి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు




- దూసరి నేతాజీ నేరడలో రైతులకు యూరియా పంపిణీ

**ఖమ్మం బ్యూరో, జనవరి 13(తెలంగాణ ముచ్చట్లు):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చింతకాని వారి ద్వారా మండల పరిధిలో నేరడ గ్రామంలో నూతన ఎరువుల సబ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు మంగళవారం గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ప్రారంభించినారు రైతులకు ఒక్కొక్కరికి రెండు చొప్పున ఇవ్వడం జరిగినది.

ఈ సందర్భంగా సర్పంచ్ దూసరి నేతాజీ మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు ప్రభుత్వం వద్ద యూరియా సరిపడా ఉంది మీ పొలాలకు అవసరమైన యూరియా సరఫరా కు నేను సహకారం చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సుమలత సొసైటీ సీఈవో శ్రీనివాసరావు ఏఈఓ జీపీవో వెంకటేష్ గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ వార్డు సభ్యుడు పుల్లయ్య గ్రామ రైతులు నున్న వీరయ్య మేడా బాబు అలిశ్వం వెంకయ్య గోవింద్రరావు రాగం లింగబాబు షేక్ సుభాని పులిపాటి లక్ష్మీపతి గోనుగుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నేతల ప్రేలాపనలు




- సత్తుపల్లిలో 81 మంది నూతన సర్పంచులకు సన్మానం.
- మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు.

**సత్తుపల్లి, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిన బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా అర్థంలేని వ్యాఖ్యలు చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు.

మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మట్టా రాగమయి అధ్యక్షతన నిర్వహించిన 81 మంది నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 69 శాతం సీట్లు గెలుచుకుని ఘన విజయం సాధించిందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఈ శాతం 80కి మించినా ఆశ్చర్యం లేదన్నారు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్న హెచ్చరికలు ప్రజల ముందు సాగవని స్పష్టం చేశారు. గతంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సరిచేసి, శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరిస్తామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ పొట్టలో పెట్టుకుని కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి కారణమని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్ జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** నూతన వరవడి తో ఎడిటర్ బొల్లెపాక రాజేష్ సారధ్యంలో రాష్ట్రస్థాయిలో తనదైన శైలిలో వార్తలు ప్రచురిస్తూ ప్రభంజనం సృష్టిస్తున్న ముందుకు దూసుకెళ్తున్న తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను హన్మకొండ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇప్ప. శ్రీకాంత్ 47 వ డివిజన్ సీనియర్ నాయకులు మధు నాగ మహేష్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సునీత రెడ్డి



**వనపర్తి,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ సునీత రెడ్డి శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నిస్పక్షపాతమైన, బాధ్యతాయుతమైన వార్తలను అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే దినపత్రికల వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని అన్నారు. ప్రజలతో పాటు ప్రభుత్వానికి మధ్య వారధిగా తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక పనిచేస్తోందని అభినందించారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ ముచ్చట్లు–2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**కుషాయిగూడ, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ ముచ్చట్లు సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ ముచ్చట్లు–2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు, సామాజిక అంశాలను నిజాయితీగా ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు–పోలీసు మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియా సంస్థలు సమాజంలో అవగాహన కల్పించడంలో ముందుండాలని ఆయన సూచించారు.తెలంగాణ ముచ్చట్లు క్యాలెండర్‌లో రాష్ట్రంలోని ముఖ్యమైన పండుగలు, జాతీయ దినోత్సవాలు, సామాజిక అవగాహన సందేశాలతో పాటు ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని పొందుపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముచ్చట్లు ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, పోలీస్ సిబ్బంది పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

## ఇంటికో మనిషి ఊరుకో బైక్ తో ఎర్రజెండా పండుగకు ఖమ్మంకు తరలి రావాలి



- సీపీఐ,ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు చింతల రమేష్ పిలుపు
- రఘునాధపాలెం మండల కేంద్రంలో కరపత్రలు పంచుతూ విస్తృతంగా ప్రచారం.

**ఖమ్మం బ్యూరో, జనవరి 13(తెలంగాణ ముచ్చట్లు):** జనవరి 18న ఎర్రజెండా పండుగ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరండి. వేలాది మందితో జన సేవా దళ్ కవాతుకి ఇంటికో మనిషి ఊరుకో బైక్ తో ఎర్రజెండా పండుగకు ఖమ్మంకి రావాలని సీపీఐ,ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు.స్థానిక రఘుంధనపాలెం మండల కేంద్రంలో జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు రావాలని రఘునాథపాలెం మండల కేంద్రమైన రఘునాథపాలెంలో సిపిఐ 100వ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు చింతల రమేష్ సోమవారం మండల కేంద్రమైన రఘునాథపాలెం లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో 18న జరగబోయే సభ కమ్యూనిస్టుల ఉద్యమ చరిత్రలో ఓ మైలిరాయిగా నిలుస్తుందని, ప్రజా ఉద్యమాలకు కీలక మలుపుగా మారనుందని ఆయన అన్నారు.వందేళ్ళ కాలంలో సిపిఐ పార్టీ చేసిన పోరాటాలు,భూమి కోసం భుక్తి కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు సిపిఐ పార్టీ నిర్వహించిందని ఈ పోరాటాలను గుర్తుచేసుకొని, ఉద్యమాల ఖిల్లా అయిన ఖమ్మం లో 100వ శతాబ్ది ఉత్సవాలకు జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిమ్మపూడి ఉపసర్పంచ్ జూల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల నాయకులు బోడ చిన్న,బానోతు నాగేశ్వరరావు,పంగిడి సిపిఐ శాఖ కార్యదర్శి, గగలోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి





◆ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**మల్లాపూర్, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌లో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం కింద లక్షా కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. గృహ జ్యోతి పథకానికి అర్హులై నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే పేద, మధ్యతరగతి కుటుంబాలకు జీరో బిల్ కింద ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.ఇదే తరహాలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తోందన్నారు. అలాగే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సీఈ ప్రతిమ, ఎస్సీ వెంకన్న, డీఈ సుబ్బారావు, ఏడీ దశరథ్, ఏఈ విజయ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తరపున వచ్చిన నూతన సంవత్సరం, సంక్రాంతి గ్రీటింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాప్రా సాయి గౌడ్, నెమలి అనిల్, సీనియర్ నాయకులు బెల్లం గట్టయ్య, బొంగోని ఉమేష్ గౌడ్, ఎస్వీ కిట్టు, సుదర్శన్, దంతురి రాజు, ప్రభాకర్ రెడ్డి, జెమిలా బేగం, పర్వతాలు, మెరుపుల బాలరాజ్, డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్, వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ టిల్లు ముదిరాజ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్తీ దవఖానాను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.





**ఖమ్మం బ్యూరో, జనవరి 13(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఖమ్మం నగరంలోని వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ బస్తీ దవాఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానాలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించారు. మాతా శిశు సంరక్షణ కార్డులు తప్పనిసరిగా సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా జారీ చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఓ.పి. సేవలను నిరంతరం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమగ్ర వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సకాలంలో నమోదు చేయాలనీ తెలిపారు. హెచ్.ఐ.ఎం.ఎస్. ( హెచ్ఎంఐఎస్) డేటాను ఖచ్చితంగా, సమయానుకూలంగా నమోదు చేయాలని, అసంఖ్యాక వ్యాధుల పోర్టల్‌లో ఐ.డి.ఎస్.పి. (ఐ డి ఎస్ పి) పెండింగ్‌లో వున్న రిఫరల్స్‌ను మొదటి ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి





◆ డిసిపి ధార కవిత

**ఎల్కతుర్తి, జనవరి 13: (తెలంగాణ ముచ్చట్లు):** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎల్కతుర్తిలో నిర్వహించిన అవగాహన సమావేశంలో డిసిపి ధార కవిత పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఆమె పిలుపునిచ్చారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే రోడ్డు దాటే సమయంలో రోడ్డుకు ఇరువైపులా చూసి, జాగ్రత్తగా దాటాలని సూచించారు.

ఇటీవల ఎల్కతుర్తికి చెందిన ఓ పాల వ్యాపారి హెల్మెట్ ధరించకుండా రోడ్డు దాటుతుండగా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనను ఆమె గుర్తు చేస్తూ, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరించారు. వాహనాలను వేగంగా నడపకుండా, నెమ్మదిగా మరియు నియంత్రణతో నడపాలని తెలిపారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని డిసిపి స్పష్టం చేశారు. జంక్షన్ల వద్ద రెడ్ లైట్ పడిన సమయంలో రోడ్డును దాటకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలన్నారు. ఇవన్నీ పాటించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

మహిళలు మరియు చిన్నపిల్లలు ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇవ్వవద్దని, వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సిఐ రమేష్, ఎస్ఐ ప్రవీణ్‌తో పాటు పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన పెంచేలా ప్రమాణం చేయించి, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ నియమాలు పాటిస్తేనే ప్రమాదరహిత సమాజం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

## కండక్టర్ నుంచి డిపో మేనేజర్ స్థాయికి.!



◆ సత్తుపల్లి డీఎంకు అభినందనలు.
◆ ట్రస్మా అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు.

**సత్తుపల్లి, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** భద్రాచలం ఆర్టీసీలో కండక్టర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి, ప్రస్తుతం సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లక్ష్మీనారాయణను మంగళవారం సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రస్మా) అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, భద్రాది-ఖమ్మం జిల్లాల ఏరిస్ కంపెనీ ప్రతినిధి గుండా నరసింహారావు అభినందించారు.

ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేస్తే తప్పకుండా విజయం సాధ్యమని లక్ష్మీనారాయణ తన జీవన ప్రయాణంతో నిరూపించారని వారు ప్రశంసించారు. ఈ నెల 1వ తేదీన సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ ఓ సామాన్య కుటుంబంలో జన్మించారు. చిన్ననాటి నుంచే కష్టజీవిగా ఎదిగిన ఆయన ఉద్యోగ ప్రయాణం భద్రాచలం డిపోలో కండక్టర్‌గా ప్రారంభమైంది. అనంతరం అంచలంచలుగా పదోన్నతులు పొంది భూపాలపల్లి, సూర్యాపేట డిపోల్లో డిపో మేనేజర్‌గా సేవలందించారు. తన పరిపాలనా కాలంలో అత్యధిక ఆదాయం సాధించిన డిపోలుగా నిలిపినందుకు మూడు సార్లు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌ల నుంచి అవార్డులు కూడా అందుకున్నారు. ఈ విజయాలన్నీ సిబ్బంది సమిష్టి కృషితోనే సాధ్యమయ్యాయని ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ తెలిపారు. లక్ష్మీనారాయణ సారథ్యంలో సత్తుపల్లి డిపో కూడా ప్రగతి రథచక్రాలపై ముందుకు సాగుతూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారు ఆకాంక్షించారు.

## కాప్రా లో తెలంగాణ ముచ్చట్లు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



◆ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా గాంధీ నగర్‌లో తెలంగాణ ముచ్చట్లు 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమూల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముచ్చట్లు ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వరకు సమర్థవంతంగా చేరవేస్తూ విశేష సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని నిజాయితీగా అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ చేరాలంటే ఇలాంటి మీడియా సంస్థల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముచ్చట్లు సంస్థ మరింత ముందుకు సాగి ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ముచ్చట్లు ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

◆ పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం బ్యూరో, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు.ప్రజలందరూ నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో సురక్షితంగా ప్రయాణించాలని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, అనుమానాస్పద విషయాలను వెంటనే డయల్ 100కి తెలియజేయాలని కోరారు, అదేవిదంగా చైనీస్ మాంజా వాడొద్దని సూచించారు.

# అశ్వారావుపేట–దమ్మపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

◆ రూ.15 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి.
◆ రూ.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం.





**అశ్వారావుపేట, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** అశ్వారావుపేట, దమ్మపేట మండల కేంద్రాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార-పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురాం రెడ్డి, టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ భవనం, మార్కెట్ భవనాల సముదాయం, పబ్లిక్ టాయిలెట్లు, సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, దొంతికుంట చెరువు సుందరీకరణ వంటి పనులకు శ్రీకారం చుట్టారు.

అనంతరం అశ్వారావుపేటలోని కళ్యాణ మండపంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న రంగవల్లి పోటీలను ప్రారంభించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు.

దమ్మపేట మండలం మందలపల్లి నుంచి దమ్మపేట వరకు రూ.5 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్రాంతి వేళ అప్రమత్తంగా ఉండాలి

- కోడి పందాలు, చైనా మాంజాపై కఠిన చర్యలు.
- కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ హెచ్చరిక.

**సత్తుపల్లి, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా వరుసగా సెలవులు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సూచించారు. పండుగల సమయంలో అనేక మంది తమ స్వగ్రామాలకు వెళ్తున్న నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటిని ఖాళీగా ఉంచుతున్న విషయాన్ని సమీప పోలీస్ స్టేషన్‌కు ముందుగా తెలియజేయాలని ఆమె కోరారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఏసీపీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు లేదా పేకాట శిబిరాలు నిర్వహిస్తే వారి పట్ల కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గతంలో కోడి పందాలు, పేకాటల్లో పాల్గొన్న వారిని బైండోవర్ చేయడంతో పాటు వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

అలాగే పక్షులకు, ప్రజలకు తీవ్ర ప్రమాదకరమైన చైనా మాంజా విక్రయం, వినియోగంపై కూడా కఠిన చర్యలు చేపడతామని ఏసీపీ వసుంధర యాదవ్ పేర్కొన్నారు. సింథటిక్ దారం, గాజు పొడి కలిసిన చైనా మాంజా వల్ల పక్షులతో పాటు ప్రజలకు కూడా తీవ్ర గాయాలు సంభవించే ప్రమాదం ఉందని చెప్పారు. చట్టవిరుద్ధంగా చైనా మాంజా విక్రయించినా లేదా వినియోగించినా జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

చైనా మాంజా నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను ఆమె కోరారు.





# కాప్రాలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి
- విజేతలకు బహుమతులు ప్రదానం

**కాప్రా, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ కాప్రా గాంధీనగర్ మరియు సాయిబాబా నగర్‌లలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల (రంగోలీ) పోటీలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు.మంగళవారం జరిగిన ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కాప్రా గాంధీనగర్, సాయిబాబా నగర్‌లలో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, బాటల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళా సోదరీమణుల ఉత్సాహంతో పండుగ వాతావరణం ఉల్లాసంగా మారిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గృహజ్యోతి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలు అమలులో ఉన్నాయన్నారు. గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌ను అతి త్వరలో పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గాంధీనగర్, సాయిబాబా నగర్ ప్రజలకు, మహిళలకు, యువతకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఆశ, ద్వితీయ బహుమతి జి. ప్రశాంతి, అర్చన, తృతీయ బహుమతి బి. అనితకు లభించాయి. విజేతలను ముఖ్య అతిథులు అభినందించారు. కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. గాంధీనగర్, సాయిబాబా నగర్‌లతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. త్వరలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు.మహిళల సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించి విజేతలను ప్రకటించినట్లు తెలిపారు. చిన్నారులు, యువతకు గాలిపటాలు పంపిణీ చేశామని చెప్పారు. భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజేందర్, డివిజన్ అధ్యక్షులు నాగశేషు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి, రాకేష్ యాదవ్, దామోదర్ చారి, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్, గౌతమ్, ప్రణవ్ సాయి తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.అలాగే కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా ఏఎంసీ డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యాదగిరి, మల్లికార్జున్, బటాల శ్రీను, టిల్లు యాదవ్, పడమటి మల్లారెడ్డి, పొట్టు బాబురావు, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఉప్పల వినోద్, మూర్తుజా, నాగరాజు యాదవ్, సాయి యాదవ్, సతీష్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, ఇమ్రాన్ తదితరులు,గాంధీనగర్-సాయిబాబా నగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలి...

**–రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార ,చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**





**ఖమ్మం బ్యూరో, జనవరి -13(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నామని, మూడు సంవత్సరాలలో ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం మంచు కొండలో ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద పూలతో కృష్ణ నీటికి మంత్రి ఘన స్వాగతం పలికి నిర్వహించిన బహిరంగ సభలో రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజు మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా ఏడాది నాటికి సాగు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ ల సహకారంతో ఈ పనులను సకాలంలో పూర్తి చేశామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో అధికంగా గిరిజనులు, చిన్న, సన్న కారు రైతులు అధికంగా ఉంటారని, వీరికి కృష్ణ నీరు అందించేందుకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటీ ఆకాంక్ష తీర్చామని అన్నారు.

తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు 300 వరకు లిఫ్టు ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఎన్ఎస్పీ మీద మంచుకొండ ఎత్తిపోతల పథకం చివరి లిఫ్ట్ అని, సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకుంటే గోదావరి జలాలు పుష్కలంగా మనకు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ లో ఉన్న నీటితో రైతులు పంటలు పండించేందుకు తాత్కాలికంగా ఈ లిఫ్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుంటే ఎటువంటి లిఫ్ట్ లేకుండా గ్రావీటీ ద్వారా చెరువులు నింపుతామని అన్నారు. రఘునాథపాలెం మండలానికి కృష్ణా జలాలు, బుగ్గవాగు జలాలు, వర్షాధారంతో నీళ్ళొచ్చిన, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీళ్ళు వస్తాయని తెలిపారు. ప్రజలు తమ పిల్లలను బాగా చదివించేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యాసంస్థలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల ఇక్కడే ఏర్పాటు అవుతున్నాయని అన్నారు.

రాజమండ్రి, నాగపూర్, అమరావతి, హైదరాబాద్, ఎక్కడికి వెళ్ళాలన్నా రఘునాథపాలెం మండలం చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారుల ద్వారా మాత్రమే వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఖమ్మం జిల్లాను ఉమ్మడి రాష్ట్రం పరిధిలో నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు.

రఘునాథపాలెం మండల కేంద్రం, పోలిస్ స్టేషన్, ఇతర సౌకర్యాలు కల్పించామని, ప్రతిపక్షంలో ఉన్న రోజుల్లో కూడా అప్పటి పాలకులపై ఒత్తిడి పెంచి ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం, త్రాగు నీటి సరఫరా సౌకర్యం కల్పించామని అన్నారు.

వ్యవసాయానికి అవసరమైన గోదాములు, ఇతర మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నామని అన్నారు.

రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు, విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్య లేదని మంత్రి తెలిపారు. గత పాలకులు చేసిన నష్టాలను భరిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా అనేక ఆర్థిక ఆటంకాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టిసారించాలని మంత్రి సూచించారు. విదేశాలకు నేడు చెల్లిస్తున్న లక్ష కోట్లు మన రైతులకు దక్కాలని మంత్రి అన్నారు.

ప్రస్తుతం కృష్ణ నీటితో నింపిన చెరువులను వచ్చే సంవత్సరం నాటికి సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి గోదావరి జలాలతో నింపడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.



ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ* ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒక సంవత్సరం వ్యవధిలో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమని అన్నారు. అధికారులు స్థానిక రైతులు సమన్వయంతో పనిచేయడం వల్ల పనులు వేగవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు. సాగు నీరు రావడంతో ఇక్కడి రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగునీరు అందించేందుకు మంత్రివర్యులు అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

మంచుకొండ ఎత్తిపోతల పథకం స్ఫూర్తిగా తీసుకొని గ్రామాలలో ప్రజాప్రతినిధులు పని చేయాలని, అధికారులు సంపూర్ణ సహకారం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అందిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో రైతులకు ఉన్న సాగునీటి కష్టాలను గుర్తించిన మంత్రి వర్యులు 33 చెరువులను నింపుతూ 2400 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించేలా 66 కోట్ల వ్యయంతో మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. నేషనల్ ఎడిబుల్ ఆయిల్ మిషన్ కార్యక్రమం క్రింద ఆయిల్ పామ్ సాగును మంత్రివర్యులు స్వయంగా ప్రోత్సహిస్తున్నారని, రైతులకు సాగునీటి కష్టాలు తొలగినందున వారు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేయాలని అన్నారు.


ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# కట్ట మైసమ్మ దేవాలయంపై దాడులను తీవ్రంగా ఖండించిన ఎంపీ ఈటల రాజేందర్



**మల్కాజ్‌గిరి , జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** సఫిల్ గూడా కట్ట మైసమ్మ దేవాలయాన్ని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, అన్ని కులాలు, మతాలు కలిసికట్టుగా జీవిస్తున్నాయని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ఐక్యత బలపడుతూ, భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోందన్నారు.
ఈ ఎదుగుదలను ఓర్వలేని కొన్ని శక్తులు దేశంలో అల్లకల్లోలం సృష్టించి అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం, మల్కాజ్‌గిరి కట్ట మైసమ్మ దేవాలయం వంటి పలు ఆలయాల్లో జరిగిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడేవారిని మతిస్థిమితం లేనివారిగా లేదా బయటి వారిగా చూపించే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారని, ఇది ప్రజలను మభ్యపెట్టే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు.
మతిస్థిమితం లేని వారు అయితే అన్ని మతాల ప్రార్థనా స్థలాలపై దాడులు జరిగేవని, కానీ కేవలం హిందూ దేవాలయాలనే లక్ష్యంగా చేసుకోవడం వెనుక గంభీరమైన కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనలను ఆదిలోనే అడ్డుకోకపోతే, భవిష్యత్తులో పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
ప్రభుత్వం కేవలం ఆలయాలను శుభ్రపరిచి పూజలు నిర్వహించడమే కాకుండా, ఈ ఘటనల వెనుక ఉన్నవారిని గుర్తించి ఉక్కుపాదంతో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్" నినాదాన్ని దెబ్బతీసేలా చిల్లర రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు.
అలాగే బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ఈటల రాజేందర్, అక్కడ హిందువుల జనాభా 17 శాతం నుంచి గణనీయంగా తగ్గిపోతుండటం ఆందోళనకరమన్నారు. ఈ దాడులను ఆపడం బంగ్లాదేశ్ ప్రభుత్వ బాధ్యత అని, అలా చేయకపోతే భారతదేశం తగిన విధంగా స్పందిస్తుందని హెచ్చరించారు.






# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి

- **ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి లబ్ధిదారులు లక్ష కుటుంబాలు**

**కాప్రా, జనవరి13 (తెలంగాణ ముచ్చట్లు):** ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు.కాప్రా సర్కిల్ పరిధిలోని ఎస్‌టీనాయక్ నగర్ కాలనీలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తరఫున నూతన సంవత్సరం, సంక్రాంతి గ్రీటింగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో గృహ లక్ష్మి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని తెలిపారు.గృహ జ్యోతి పథకానికి అర్హులై నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే పేద, మధ్యతరగతి కుటుంబాలకు జీరో బిల్లు కింద ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతుందని వివరించారు. ఇదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పించిందన్నారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షుడు నాగ శేషు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, డైరెక్టర్ పూర్ణ యాదవ్‌తో పాటు విద్యుత్ అధికారులు ఏడి ప్రభాకర్ రెడ్డి, ఏఈ సత్యనారాయణ, లైన్‌మెన్ రెహమాన్ పాల్గొన్నారు.అలాగే ఎస్‌టీ నాయక్ నగర్ కాలనీ సభ్యులు పార్వతి నాయక్, మధుమతి నాయక్, వల్య నాయక్, చరణ్, పద్మ, అనిత, శాంతి, విమల, లక్ష్మి తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# పార్కెలగండి నూతన సర్పంచ్‌కు ఘన సత్కారం.!

- **ఆర్చరీలో ప్రథమ స్థానం సాధించిన దీలిప్‌కుమార్‌కు అభినందనలు.**

**దమ్మపేట, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పార్కెలగండి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొమరం సుశీలకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం ఘనంగా సత్కారం నిర్వహించారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించి, గ్రామాభివృద్ధిలో విజయవంతమైన నాయకత్వం అందించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం అదే గ్రామానికి చెందిన కుర్సం భద్రయ్య-రామలక్ష్మి దంపతుల కుమారుడు కుర్సం దీలిప్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కిన్నరసాని మోడల్ క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దీలిప్‌కుమార్ ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐటీడీఏ స్పోర్ట్స్ మీట్‌లో ఆర్చరీ (విలువిద్య) విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా దీలిప్‌కుమార్ నివాసానికి వెళ్లి శాలువతో సత్కరించిన సోయం వీరభద్రం మాట్లాడుతూ, "మట్టిలో మాణిక్యంలా ఆదివాసీ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. సరైన ప్రోత్సాహం లభిస్తే ఇలాంటి క్రీడాకారులు రాష్ట్రం, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్కెలగండి సర్పంచ్ కొమరం సుశీల, కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి, ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కాకా శివశంకర్ ప్రసాద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం హరిజన్ బస్తీలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం – చల్ల లీలావతి**

**నేరేడ్మెట్, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** నేరేడ్మెట్ డివిజన్ లో రామకృష్ణాపురం హరిజన్ బస్తీలో ఐద్వా (ఏఐ డిడబ్ల్యుఏ) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు 20 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సీనియర్ నాయకురాలు చల్ల లీలావతి మాట్లాడుతూ, మహిళలు మరియు పిల్లల్లో అపారమైన సృజనాత్మక శక్తి ఉంటుందని, దానిని వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.
ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, బ్రతకనిద్దాం అన్న నినాదంతో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను సమాజం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, అలాగే అందరికీ ఉచిత వైద్యం అందించాలని ఆమె ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం మహిళలకు కూడా అమలు చేయాలని, గృహిణులు ఇంట్లో చేసే అపారమైన శ్రమకు ఇప్పటికీ సరైన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు చదువు, ఏఐ డిడబ్ల్యుఏఉద్యోగం, భూమిపై హక్కులు తప్పనిసరిగా కల్పించాలని కోరారు.చరిత్రను వెనక్కి నెట్టే మనువాద సిద్ధాంతాన్ని మహిళలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మనువాదం మహిళల హక్కులను హరించేస్తుందని, మహిళలకు ఉద్యోగాలు అవసరం లేదన్న భావనను వ్యాప్తి చేస్తోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలతో కుటుంబం గడవాలంటే భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని యథావిధిగా అమలు చేయాలని, మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్‌ను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడే దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ఐద్వా ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోరాటాల్లో మహిళలు భాగస్వాములై తమ హక్కుల కోసం ముందుకు రావాలని చల్ల లీలావతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి పిట్టల మంగా మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి కోసం ఐద్వా ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందని తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఐద్వా తరపున అభినందనలు తెలియజేస్తూ బహుమతులు అందజేశారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి - బేబీ వైష్ణవి,రెండో బహుమతి - రాజేశ్వరి,మూడో బహుమతి - స్నేహలత గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దీపు లలిత, ఐద్వా నాయకులు పద్మ, శోభ, సత్తెమ్మతో పాటు మరికొందరు పాల్గొన్నారు.

# రోబోటిక్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జలగం ప్రసాద్



## హాజరైన పలువురు ప్రముఖులు

**ఖమ్మం బ్యూరో, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్లు, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళు,తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్),డాక్టర్ రేణుక కు అభినందనలు తెలియజేశారు.మోకాళ్ళు, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు.ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్లు, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు.దింతో సామాన్య,మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా,తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావడం సంతోషంగా ఉందన్నారు.రోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం,దీర్ఘకాలికంగా మాన్నిక లభిస్తాయన్నారు.మోకాళ్ళ మార్పిడి తో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్
పార నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్,భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి,ఆర్టీసీ వెంకటేశ్వరరావు మరియు ప్రముఖ వైద్యులు,వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.




# నాలుగోసారి వాత తప్పదు!



- ఒళ్లంతా విషం నింపుకొని బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూస్తున్నారు
- అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి పొంగులేటి
- అశ్వారావుపేటలో కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో బీ ఆర్ ఎస్ పార్టీ పై ధ్వజం

**ఖమ్మం బ్యూరో, జనవరి 13(తెలంగాణ ముచ్చట్లు):** అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.




# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

- ఈ నెల 18న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

**ఖమ్మం బ్యూరో, జనవరి -13(తెలంగాణ ముచ్చట్లు):** ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా మద్దులపల్లి జెఎన్టియు ప్రాంతంలో చేయవలసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్రోటోకాల్, శంకుస్థాపన పనులు, హెలిప్యాడ్ స్థలం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ అలీమ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పోలీస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# కీసరలో "అరైవ్ అలైవ్ క్యాంపైన్–2026" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

- హెల్మెట్, సీట్‌బెల్ట్, మద్యం సేవించి వాహనాలు నడపొద్దంటూ ప్రజలకు పోలీసుల సూచనలు

**కీసర, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన "అరైవ్ అలైవ్ క్యాంపైన్ - 2026" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో, డీజీపీ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో కీసర పీఎస్ సిబ్బంది కీసర, రాంపల్లి, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాల్సిన అవసరం, మద్యం సేవించి వాహనం నడపరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని వివరించారు. అలాగే రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హై బీమ్ లైట్ల వాడకం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, గుడ్ సమారిటన్ చట్టం, రోడ్డు ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన సీపీఆర్ (సిపిఆర్), ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలపై ప్రజలకు సమాచారం అందించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో "ట్రాఫిక్ నియమాలు పాటిస్తాం, హెల్మెట్ /సీట్ బెల్ట్ ధరిస్తాం, మద్యం సేవించి వాహనం నడపం, మా ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుతాం"అనే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యమని కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

# మోజర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల లెక్కను తిరిగి లెక్కించాలి



- హైకోర్టును ఆశ్రయించిన కాంటెస్టింగ్ సర్పంచ్ అభ్యర్థి నాగరాజు

**పెద్దమందడి,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలుచోట్ల పొరపాట్లు చోటు చేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కొందరు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన కాంటెస్టింగ్ సర్పంచ్ అభ్యర్థి ఎం.నాగరాజు గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపును తిరిగి నిర్వహించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మోజర్ల గ్రామంలో ఓట్ల లెక్కింపులో కేవలం ఆరు ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యానని నాగరాజు పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో పలుమార్లు విద్యుత్ కోతలు జరిగాయని,ఈ కారణంగా ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు తలెత్తాయని ఆయన తన పిటిషన్‌లో వెల్లడించారు.అలాగే ఓట్ల లెక్కింపులో స్పష్టత, పారదర్శకత కొరవడినట్టు భావిస్తున్నామని పేర్కొంటూ ఎన్నికల ఫలితాలను తిరిగి లెక్కించాలని హైకోర్టును కోరినట్టు తెలిపారు. ఈ పిటిషన్‌పై త్వరలో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓట్ల రీకౌంటింగ్ జరిగే అవకాశం ఉందని సంబంధిత న్యాయవాది వెల్లడించినట్టు నాగరాజు వర్గాలు పేర్కొన్నాయి.

# విద్యుత్ డివిజన్, సబ్ డివిజన్ మార్పులు...



- వినియోగదారులు గమనించాలి....

**ఖమ్మం బ్యూరో, జనవరి 13(తెలంగాణ ముచ్చట్లు):** చింతకాని మండల పరిధిలో విద్యుత్ డివిజన్, సబ్ డివిజన్ మార్పులు జరిగాయని మధిరబోనకల్ విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, చింతకాని ఏఈ చావా శ్రీధర్ తెలిపారు. కొత్త విద్యుత్ కనెక్షన్ కొరకు మీసేవలో దరఖాస్తు చేసే వినియోగదారులు ఇప్పటి వరకు ఖమ్మం డివిజన్, పెద్దగోపతి సబ్ డివిజన్ గా దరఖాస్తు చేసుకునే వారిని, ఇకపై మధిర డివిజన్, బోనకల్ సబ్ డివిజన్ గా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చింతకాని మండలాన్ని మధిర సబ్ డివిజన్ కు మార్చడం వలన ఈ మార్పులు అమలులోకి వచ్చాయని వారు తెలిపారు. విద్యుత్కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి వినియోగదారులు ఈ క్రింది మార్గాలను వినియోగించుకోవచ్చు అని పేర్కొన్నారు. సంప్రదింపు వివరాలు, టోల్ ఫ్రీ నెంబర్: 1912, విద్యుత్ శాఖ వాట్సాప్ నెంబర్: 7901628348, టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్ ద్వారా కన్జ్యూమర్ గ్రీవెన్స్. ఈ మార్పులను చింతకాని మండల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం



**ఖమ్మం బ్యూరో, జనవరి 13(తెలంగాణ ముచ్చట్లు):** చింతకాని మండలం ప్రొద్దుటూరు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం కళాజాత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దగోపతి బ్యాంకు మేనేజర్ శీలం కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిఎంజెజెవై, పీఎం ఎస్బివై , ఏపీవై, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్స్ స్కీములను బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన ఖాతాదారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం



## పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి

**పెద్దమందడి,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండల నూతన ఎస్సై జలంధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వెల్టూర్ గ్రామంలో హైస్కూల్ సమీపంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే రవాణా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి జాగ్రత్తగా దాటాలని, సరైన మార్గంలోనే ప్రయాణించాలని తెలిపారు. అలాగే వాహనదారులు లైసెన్స్, వాహన నమోదు పుస్తకం, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించరాదని ఎస్సై జలంధర్ రెడ్డి హెచ్చరించారు.చిన్న నిర్లక్ష్యం కూడా కొన్ని సందర్భాల్లో కుటుంబాలను తీవ్రంగా బాధపడే పరిస్థితులకు నెట్టేస్తుందని అన్నారు.మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని సూచిస్తూ, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని చెబుతూ ఎస్సై జలంధర్ రెడ్డి హాజరైన వారితో రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో అశోక్ గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి వెంకటస్వామి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రమేష్, రఘువర్ధన్ రెడ్డి, బాలచంద్రయ్య (మాజీ సర్పంచ్), డి. బాలస్వామి, రుక్మదిను, సతీష్, ఉదయ్, ప్రేమ్ సాగర్, జె. కుమార్, శ్రీరామ్ సాగర్, జి. బాలరెడ్డి, రమేష్ రాజశేఖర్, హనుమంతు, బాలశివుడు, గొర్రె కురుమయ్య, శ్రీను సాగర్, ధర్మేందర్, దండు బాబు, శివ, అంజి యాది తదితర యువకులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# "తెలంగాణ ముచ్చట్లు"దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య




**హన్మకొండ,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక వార్షిక క్యాలెండర్‌ను తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య హనుమకొండలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి అవసరమైన సమాచారాన్ని ప్రజల వరకు తీసుకెళ్లడంలో ప్రాంతీయ దినపత్రికల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలను నిస్పక్షపాతంగా ప్రచురిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మీడియా బాధ్యత మరింత పెరిగిందన్నారు. తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక చీఫ్ ఎడిటర్ బొల్లెపాక రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లెపాక సంపత్, బొల్లెపాక రమేష్, పట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని, ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ నామ తన శుభాకాంక్షలను తెలిపారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల జీతాల గోస

- **కుటుంబాలు రోడ్ల పాలు– ప్రతి పండగ పస్తులు**
- **సమ్మె బాటలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు**




**వనపర్తి,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు.జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ప్రతి పండగ పస్తులే దిక్కవుతున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో 12 జనవరి 2026న జాతీయ ఆరోగ్య మిషన్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు సమర్పించారు.అలాగే 13 జనవరి 2026న జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సమ్మె నోటీసు అందజేశారు.గత నాలుగు నెలలుగా వేతనాల కోసం ఎదురుచూస్తూనే విధులు నిర్వహిస్తూ, ఒకవైపు కుటుంబ భారాన్ని మోస్తూ, మరోవైపు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారని తెలిపారు.కొంతమందికి దసరా పండగకు ముందునుంచి సంక్రాంతి పండగ వరకు వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి పండగ ముందు వేతనాలు అందకపోవడం చాలా బాధాకరమని వాపోయారు.చాలీచాలని వేతనాలతో, ఎలాంటి ప్రయోజనాలు లేకుండా సేవలు అందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులే ప్రభుత్వ ఆరోగ్య పథకాలను పల్లెల నుంచి సామాన్య ప్రజల వరకు చేరవేస్తున్నారని, ఈ విషయం ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు .ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్య ఆరోగ్య సేవలు కొనసాగిస్తూ, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరసనలు తెలియజేస్తామని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రకటించారు.21వ తేదీ వరకు వేతనాలు చెల్లించకపోతే 22వ తేదీన సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అలాగే ఇకపై వేతనాల కోసం ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ వేతనాలు చెల్లించాలని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# మహిళా వార్డు సభ్యుల స్థానంలో భర్తల ఆధిపత్యం

**మొజర్ల గ్రామ పంచాయతీ పాలకమండలి సమావేశంలో వివాదం**





**పెద్దమందడి,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మొజర్ల గ్రామంలో సోమవారం (1201 2026) గ్రామ పంచాయతీ సర్పంచ్ కె. చంద్రశేఖర్ అధ్యక్షతన గ్రామ అభివృద్ధి పనులపై పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా వార్డు సభ్యుల స్థానంలో వారి భర్తలు హాజరుకావడం తీవ్ర వివాదానికి దారి తీసింది. 5వ వార్డు సభ్యురాలు ఏ. లక్ష్మి స్థానంలో ఆమె భర్త ఏ. రాములు, 6వ వార్డు సభ్యురాలు స్వర్ణలత స్థానంలో ఆమె భర్త వి. ఆంజనేయులు సమావేశానికి హాజరయ్యారు. మహిళా వార్డు సభ్యుల స్థానంలో భర్తలు పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని, ఇది గ్రామ పంచాయతీ వ్యవస్థకు మరియు గ్రామ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని సర్పంచ్ చంద్రశేఖర్ పేర్కొంటూ వారిని సమావేశం నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. అయితే వారు ఆ సూచనలను పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తిస్తూ సమావేశంలో ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నించారని సర్పంచ్ వర్గాలు ఆరోపించాయి. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఆయన స్పందించలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా పాలకమండలి హాజరు రిజిస్టర్‌లో కూడా మహిళా వార్డు సభ్యుల స్థానంలో వారి భర్తలతోనే సంతకాలు చేయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇది పూర్తిగా పంచాయతీ రాజ్ వ్యవస్థకు, మహిళా సాధికారతకు విరుద్ధమని పేర్కొంటూ సంబంధిత వార్డు సభ్యుల భర్తలపై, అలాగే విధి నిర్వర్తనలో నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ వర్గాలు వెల్లడించాయి. ఈ అంశంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌ను వివరణ కోరగా., గ్రామసభ సమావేశం జరుగుతున్న సమయంలో ఎలాంటి వివాదం జరగలేదని తెలిపారు. సమావేశం ముగిసిన మరుసటి రోజు ఈ వివాదాన్ని లేవనెత్తినట్లు చెప్పారు. సమావేశానికి ఇద్దరు మహిళా వార్డు సభ్యులు హాజరు కాలేదని, వారి స్థానంలో వారి భర్తలు సమావేశ మందిరంలో ఉన్న విషయం నిజమేనని పేర్కొన్నారు. అయితే హాజరు రిజిస్టర్‌లో హాజరుకాని సభ్యుల సంతకాలు ఉన్న విషయాన్ని తాను గమనించలేకపోయానని తెలిపారు. ఇతర వార్డు సభ్యులు సంతకాలు చేసే క్రమంలో ఆ సంతకాలు పడినట్లు ఉండవచ్చని, ఇందులో తనవద్ద ఎలాంటి ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం లేదని ఆయన స్పష్టం చేశారు.

# మధిర మున్సిపాలిటీలో వరద ముంపుకు శాశ్వత పరిష్కారం

**140 కోట్లు మంజూరు చేసిన మున్సిపల్ శాఖ**

**ఖమ్మం బ్యూరో, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** మధిర మున్సిపాలిటీ నీ రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర మున్సిపాలిటీలో వరద నీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిపాదించిన పనులకు గాను మున్సిపల్ & అర్బన్ డెవలప్మెంట్ శాఖ నుంచి 140 కోట్లు మంజూరు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీటి తరలింపుకు ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఓవైపు జరుగుతుండగా తాజాగా మంజూరైన భారీ మొత్తం నిధులతో వరద ముంపు లేకుండా శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమయింది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 140 కోట్లు మంజూరు అయ్యాయి. వరద నీటి కాలువలు, మధిర మున్సిపాలిటీ నీ వైరా నది వరద ముంపు నుంచి శాశ్వత ముగా విముక్తి కల్పించేందుకు భారీ రిటైనింగ్ వాల్, ప్రస్తుతం మధిర మున్సిపాలిటీలో ఉన్న వరద నీటి కాలువలకు రీ డిజైనింగ్ పనులు తాజా నిధుల ద్వారా చేపట్టనున్నారు. పట్టణంలో వరద నీటిని మళ్లించేందుకు ఆర్సీఎం చర్చి రోడ్డు నుంచి సాయిబాబా టెంపుల్ వరకు రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా వరద కాలువ నిర్మాణం చేపట్టనున్నారు. పులకడం వారి వీధి/ఆర్ & బి సబ్ డివిజన్ ఆఫీసు నుంచి శివాలయం వరకు, రామాలయం నుంచి యాదవ బజార్ వరకు, రైస్ మిల్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు, వ్యవసాయ మార్కెట్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు, ఇల్లందులపాడు ప్రాంతంలో అదేవిధంగా మడుపల్లి ప్రాంతంలో, అంబారుపేట, మరియు శివాలయం నుంచి రాయపట్నం బ్రిడ్జి వరకు మొత్తం వరద కాలువల నిర్మాణానికి రూ.40 కోట్లు ఖర్చు చేయనున్నారు. మధిర మున్సిపాలిటీ వెంట ప్రవహిస్తున్న వైరా నది పొడవునా మొత్తంగా భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.65 కోట్ల రూపాయలు వెచ్చించనున్నారు. ప్రస్తుతం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వరద కాలువలు అన్నింటిని రీ డిజైనింగ్ చేయడానికి రూ.35 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం ఫ్రీజర్ బహుమతి



**హసన్ పర్తి,జనవరి 13 ( తెలంగాణ ముచ్చట్లు):** హసన్‌పర్తి మండలం 66వ డివిజన్ కు చెందిన గొర్రె కిరణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు గొర్రె సారయ్య, గొర్రె కిషన్ జ్ఞాపకార్థంగా ఫ్రీజర్ ని హరిజన సంఘానికి బహుమతిగా అందజేశారు. హరిజనవాడలో గత కొన్ని సంవత్సరాల క్రితం మరణించిన అన్న గొర్రె కిషన్,తండ్రి గొర్రె సారయ్య మరణించగా వారి జ్ఞాపకార్థం పేదవారు ఎవరు చనిపోయిన వారి సహాయార్థం కోసం ఫ్రీజర్ ని ఉచితంగా గొర్రె కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు,హరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజున బహుమతిగా అందజేయడం జరిగిందని తెలిపారు.

# డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాలతో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**వనపర్తి,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి నియోజకవర్గంలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తట్టి శివకుమార్‌కు 34 వేల రూపాయల విలువైన చెక్కును అందజేశారు.ఈ చెక్కును వనపర్తి జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త ఎం. దేవన్న యాదవ్, పి. రాములు, పి. సతీష్‌కుమార్ రెడ్డి, పి. యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెపాల్ రెడ్డి, కిష్టారెడ్డి, బాలయ్య, అడివన్నతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత,ప్రతి ఒక్కరి బాధ్యత




- **వేలేరు అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం**

**వేలేరు,జనవరి13(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. వేలేరు గ్రామ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పోలీస్ సిబ్బంది రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజలకు వివరించారు.
ఈ కార్యక్రమంలో వేలేరు ఎస్సై సురేష్‌తో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వేలేరు మండలానికి చెందిన సుమారు నలభై మంది ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అతివేగంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, మద్యం సేవించిన అనంతరం వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలు, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలరక్షణ పరికరం ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇస్తే ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు రవాణా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మోటారు వాహనాల చట్టంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదరహిత రాష్ట్రాన్ని నిర్మించగలమని, రోడ్డు భద్రతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతగా ఆయన స్పష్టం చేశారు

# కట్టా గాంధీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

- **మంచి ప్రజా నాయకుడిని కోల్పవడం బాధాకరం**
- **కట్టా పూర్ణ, కట్టా సుధీర్ ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, జనవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గాంధీ మరణ వార్త తెలియగానే వారి కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కమ్యూనిస్ట్ యోధుడుగా గాంధీ ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని భౌతికంగా మన మధ్య లేకపోయినా మధిర ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. మధిర రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన మంచి ప్రజా నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in